# తెలంగాణ

జాతీయ తెలుగు దినపత్రిక


ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | మంగళవారం | 14-04-2026 | పేజీలు : 6




# లోక్‌సభ సీట్ల పెంపు 50 % జనాభా, 50 % ఆర్థిక వృద్ధి ప్రాతిపదికన జరగాలి

- మహిళా రిజర్వేషన్ల పేరుతో లోక్‌సభ సీట్లు పెంచాలని బీజేపీ చూస్తోందన్న రేవంత్ రెడ్డి
- 50 శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం పెంచుతుందని ఆవేదన
- బీజేపీ ఏర్పడి 46 ఏళ్లైనా మహిళను అధ్యక్షురాలిగా నియమించలేదు: రేవంత్ రెడ్డి
- బీజేపీకి మహిళల పట్ల చిత్తశుద్ధి, గౌరవం ఏపాటిదో అర్థమవుతోందన్న ముఖ్యమంత్రి




2026 జనాభా లెక్కల ప్రాతిపదికన డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లను చేయాలనేది తమ డిమాండ్ అని వెల్లడించారు. ఈ రెండింటిని కలపటం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని విమర్శించారు. 33 శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, మహిళా రిజర్వేషన్లను ఆర్నెళ్లలోనే అమలు చేయాలని కూడా డిమాండ్ చేస్తున్నామని స్పష్టం చేశారు.చిన్న రాష్ట్రాలు నష్టపోతాయని : డీలిమిటేషన్ అనేది చాలా ప్రమాదకర దిశలో వెళ్తోందని రేవంత్ రెడ్డి అన్నారు. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం చేసే కుట్రను మోదీ చేస్తున్నారని, కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయని, ఉత్తరాదిలో కుటుంబ నియంత్రణ సరిగా జరగకపోవటంతో జనాభా విపరీతంగా పెరిగిందని ఆరోపించారు. జనాభా అంతరం వల్లనే నియోజకవర్గాల పెంపును కేంద్రం గతంలో వాయిదా వేసిందని, జనాభా ప్రాతిపదికన చేస్తే చిన్న రాష్ట్రాలు నష్టపోతాయని భావించారని పేర్కొన్నారు 2026 వరకు సీట్ల పెంపు వద్దని 2001లో వాజ్‌పేయి సర్కార్ చట్ట సవరణ చేసిందని గుర్తు చేశారు.ఆ రాష్ట్రాల్లో సీట్లు భారీగా పెరుగుతాయి : 50 శాతం సీట్లను జనాభా ప్రాతిపదికన, మిగతా 50 శాతం సీట్లను ఆర్థిక తోడ్పాటును అధికంగా అందిస్తున్న రాష్ట్రాలకు కేటాయించాలని రేవంత్ రెడ్డి కేంద్రానికి సూచించారు. దీనిపై జాతీయ స్థాయిలో చర్చ జరిపి నిర్ణయం తీసుకోవాలన్నారు. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయని, దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకువచ్చారని, ప్రతి రాష్ట్రంలో 50 శాతం

మిగతా 2లో

మహిళా రిజర్వేషన్లు, నియోజకవర్గాల పునర్విభజన అనేవి దేశ ప్రజలందరికీ సంబంధించిన అంశాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కానీ, బీజేపీ మాత్రం తమ సొంత వ్యవహారం అన్నట్లుగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్‌ను కలిపి తీసుకురావడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏ మాత్రం ప్రాధాన్యం దక్కడం లేదని తెలిపారు. 33 % మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తోందని స్పష్టం చేశారు.పాత జనాభా లెక్కల ప్రకారం : మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండింటిని కలిపి ఇప్పుడు తీసుకువస్తున్నారన్న సీఎం 2011 జనాభా లెక్కల ప్రాతిపదికన అమలు చేయాలని ఎన్డీఏ చూస్తోందని అన్నారు.



2లో

## డీఎంకే సర్కార్ అవినీతిని వ్యవస్థలో భాగంగా మార్చేసింది : ప్రధాని మోదీ

- త్వరలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు
- ఈ క్రమంలో బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడిన ప్రధాని మోదీ
- డీఎంకే ప్రభుత్వం దుష్పరిపాలనకు తగిన గుణపాఠం చెప్పడానికి తమిళ ప్రజలు సిద్ధంగా ఉన్నారని విమర్శలు


## భారత్ నౌకలకు టోల్ వసూల్ చేయడం లేదు- మా సామర్థ్యం ఏంటో అమెరికాకు తెలుసు : ఇరాన్




- భారత నౌకల నుంచి టోల్ వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఖండించిన ఇరాన్
- భారత నౌకల నుంచి టోల్ వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఖండించిన ఇరాన్

2

## కాల్పుల విరమణ వేళ హర్మూజ్ దాటిన తొలి భారతీయ నౌక- రేపటికల్లా ఎల్పీజీతో భారత్‌కు 'జగ్ విక్రమ్' : కేంద్రం




2లో

- 24 మంది సిబ్బందితో కూడిన జగ్ విక్రమ్ నౌక ఏప్రిల్ 11న హర్మూజ్ జలసంధిని దాటిందని వెల్లడి
- ప్రస్తుతానికి గల్ఫ్‌లో 15 భారత నౌకలు - వాటిని వీలైనంత త్వరగా హర్మూజ్ దాటిస్తాం: కేంద్రం



2లో

## కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు - 48 గంటల్లోకి ఆ పోస్టులు తొలగించాలని డిమాండ్

## రాజకీయం చేయకండి: రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి విజ్ఞప్తి



2లో

- డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ
- తాము కూడా దక్షిణాది రాష్ట్రంలోనే ఉన్నామన్న కిషన్ రెడ్డి
- ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమని వ్యాఖ్య



2లో

## రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధం : బండి సంజయ్

నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఖండించారు. ఆదాయం ప్రాతిపదికన సీట్ల విభజన జరగాలన్న రేవంత్ రెడ్డి వాదనను రాజ్యాంగ విరుద్ధమని కొట్టిపారేశారు. "అత్యధిక ఆదాయం ఇచ్చే ప్రాంతాలకే ఎక్కువ సీట్లు ఇవ్వాలన్నది రేవంత్ రెడ్డి వాదన. అదే నిజమైతే హైదరాబాద్‌కే అన్ని సీట్లూ ఇవ్వాలా? వెనుకబడిన పాలమూరు, ఆదిలాబాద్ వంటి జిల్లాల పరిస్థితి ఏమిటి?" అని సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ హైకమాండ్‌కు నిధులు పంపి, ఇప్పుడు డబ్బు చుట్టూనే సిద్ధాంతాలు అల్లుతున్నారా? అని ఎద్దేవా చేశారు.బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన

## తక్షణమే చీకటి ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలి







3లో

# లోక్‌సభ సీట్ల పెంపు 50 % జనాభా, 50 % ఆర్థిక వృద్ధి ప్రాతిపదికన జరగాలి : రేవంత్ రెడ్డి

సీట్లు పెంచుతామని మోదీ చెప్తున్నారని తెలిపారు. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో సీట్లు భారీగా పెరగనున్నాయని, ఉత్తర, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందని అంచనా వేశారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు 195 అవుతాయని, సీట్ల పెంపు తర్వాత ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయని, ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కు పెరుగుతుందని వివరించారు.

ఎన్డీఏ ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని కీలకశాఖల్లో ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వటం లేదని, దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా బీజేపీ వెళ్తోందని విమర్శించారు. మహిళా బిల్లును అడ్డుపెట్టుకుని డీలిమిటేషన్ చేయొద్దని కోరారు. ప్రస్తుత సీట్ల ప్రకారమే చట్టప్రకారమే మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టాలి అన్నట్లుగా ఉందని, పన్నులు కట్టాలి, సలాం కొట్టాలి అనే విధానానికి తాము వ్యతిరేకమని స్పష్టం చేశారు.

"డీలిమిటేషన్ అన్యాయంపై అన్ని పార్టీలకు లేఖలు రాస్తాం, డీలిమిటేషన్ అన్యాయంపై అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాస్తాను. మహిళా రిజర్వేషన్లను డీలిమిటేషన్‌తో ముడి పెట్టొద్దు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు?. సీట్లు 50 శాతం పెంచాలని మోదికి ఏ దేవుడు చెప్పాడు?. 50 శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం పెంచుతుంది" రేవంత్ రెడ్డి, సీఎం

2028 వరకు గడువు ఉంది : హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది తమ డిమాండ్ సీఎం తెలిపారు. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలని కోరారు. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీ ప్రాతిపదికగా తీసుకోవాలని, కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలని, కొత్తగా పెంచే సీట్లలో మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలని డిమాండ్ చేశారు. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని, మొదట మహిళా బిల్లు ఆమోదించి తర్వాత డీలిమిటేషన్‌పై చర్చ చేయాలని అన్నారు. డీలిమిటేషన్‌పై శాసనసభల్లోనూ చర్చ జరగాలని, డీలిమిటేషన్‌పై ఒక కమిటీ వేసి ప్రజాసంఘాల అభిప్రాయాలు కూడా సేకరించాలని తెలిపారు. 2026లో జనగణన పూర్తి చేసి సమగ్ర చర్చ తర్వాత సీట్ల పెంపు చేయాలని, నియోజకవర్గాల పెంపునకు 2028 వరకు గడువు ఉందని వివరించారు. భవిష్యత్తులో దేశాన్ని బలహీనం చేస్తుంది : ప్రస్తుతం కేంద్రం, మహిళా రిజర్వేషన్లతో పాటు సీట్ల పెంపు చేపడుతోందని, ఈ రెండు వేర్వేరు అంశాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. మహిళా బిల్లుకు ప్రతి ఒక్కరూ మద్దతిస్తారని కానీ లోక్ సభ సీట్ల పెంపు విషయంలో భిన్నాభిప్రాయాలున్నాయని రేవంత్ అన్నారు. అసెంబ్లీ సీట్లలో మహిళా రిజర్వేషన్లను వెంటనే అమలుపరిస్తే దేశం మొత్తం ఆమోదిస్తుందని తెలిపారు. బీజేపీ ఏర్పడి 46 సంవత్సరాలైనప్పటికీ ఇప్పటి వరకు అధ్యక్షురాలిగా మహిళను నియమించలేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 1980 ఏప్రిల్ 6న బీజేపీ ఆవిర్భవించిందని, ఇప్పటి వరకు 15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగిందని అన్నారు. కానీ ఒక్కసారి కూడా మహిళకు అధ్యక్ష పదవి అప్పగించలేదని విమర్శించారు. దీనిని బట్టి బీజేపీకి మహిళల పట్ల ఉన్న గౌరవం, చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా అని ప్రశ్నించారు. ముందు బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించిన తర్వాత బండి సంజయ్ మహిళలకు న్యాయం చేయడం గురించి మాట్లాడాలని సూచించారు. బండి సంజయ్ వ్యాఖ్యలు దక్షిణాది రాష్ట్రాలలోని ఎస్సీ, ఎస్టీ, మహిళలకు వ్యతిరేకమని విమర్శించారు. తమ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు తెలంగాణను సాధించారని, ఇప్పుడు నియోజకర్గాల పునర్విభజనపై కూడా పోరాడతారని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను ఏకం చేస్తామని అన్నారు. పార్లమెంటులో బిల్లును ఎలా ఆమోదిస్తారో చూస్తామని సవాల్ చేశారు. 60 ఏళ్లలో మహిళల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతో చేసిందని అన్నారు. కానీ బీజేపీ మహిళా అధ్యక్షురాలిని కాదు కదా, జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్ పదవి కూడా ఇవ్వలేదని విమర్శించారు.

మహిళలను చిన్నచూపు చూడటమే బీజేపీ లక్షణమని, వారు మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని ఆరోపించారు. స్వాతంత్రం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని, ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్‌దే అన్నారు. యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు మోదీ ఇంటి ముందు బంట్రోతులుగా నిలబడుతారని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ వంటి చిన్న రాష్ట్రాలకు లేఖ రాస్తానని వెల్లడించారు.

# డీఎంకే సర్కార్ అవినీతిని వ్యవస్థలో భాగంగా మార్చేసింది : ప్రధాని మోదీ

తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకేపై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎంకే సర్కార్ అవినీతిని వ్యవస్థలో భాగంగా మార్చేసిందని ఆరోపించారు. తమిళనాడు వాసులు ఒక మార్పు కోసం ఎన్‌డీఏ కూటమి వైపు ఆశతో చూస్తున్నారని పేర్కొన్నారు. డీఎంకే ప్రభుత్వం దుష్పరిపాలనకు తగిన గుణపాఠం చెప్పడానికి తమిళ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. త్వరలో తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలోని బీజేపీ బూత్ స్థాయి కార్యకర్తలనుద్దేశించి మోదీ వర్చువల్‌గా ప్రసంగించారు. ఈ క్రమంలో అధికార డీఎంకేపై మండిపడ్డారు. "తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం అవినీతిని వ్యవస్థలో భాగంగా మార్చేసింది. ప్రతి శాఖలోనూ అవకతవకలు చోటుచేసుకుంటున్నాయి. పలువురు మంత్రులు అవినీతి కేసులను ఎదుర్కొంటున్నారు. అవినీతి, కమీషన్లు, వసూళ్లు అనేవి డీఎంకే ప్రభుత్వానికి ఒక గుర్తింపుగా మారిపోతున్నాయి. ఒకప్పుడు డీఎంకే కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పటికీ తమిళనాడుకు ఎటువంటి కొత్త ప్రాజెక్టులు వచ్చేవి కాదు. కానీ నేటి పరిస్థితి అందుకు పూర్తిగా భిన్నం. ఎన్‌డీఏ సర్కార్ రైల్వేలు, రహదారులు, విమానాశ్రయాల కోసం భారీ ప్రాజెక్టులను తీసుకువస్తోంది. ఈ పనులు అత్యంత వేగంగా ముందుకు సాగుతున్నాయి. బీజేపీ కార్యకర్తల కఠోర శ్రమ వల్లే తమిళనాడు ప్రజలలో ఇప్పుడు ఒక కొత్త ఉత్సాహం ఏర్పడింది. ప్రజలు ఒక మార్పు కోసం ఎన్‌డీఏ కూటమి వైపునకు ఆశతో చూస్తున్నారు."

-- నరేంద్ర మోదీ, భారత ప్రధానిరైతుల సంక్షేమమే ఎన్‌డీఏ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని ప్రధాని మోదీ తెలిపారు. తమ హయాంలో తమిళనాడులో 11 కొత్త వైద్య కళాశాలలు నిర్మించామని పేర్కొన్నారు. కేవలం ఒక దశాబ్ద కాలంలోనే వైద్య సీట్ల సంఖ్య రెట్టింపు అయ్యిందని గుర్తు చేసుకున్నారు. 2004- 2014 మధ్య కాలంలో డీఎంకే కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పుడు, ఆ పార్టీ అనుసరించిన విధానాల వల్ల తమిళనాడు ఎటువంటి అభివృద్ధి చెందలేదన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా రైతులకు చేరేలా చూడడమే తమ విధానమని అన్నారు. తమిళనాడులో 'పీఎం కిసాన్ యోజన' కింద వేలాది కోట్ల రూపాయలు నేరుగా రైతుల ఖాతాలకు బదిలీ చేశామని తెలిపారు. అలాగే ఫసల్ బీమా యోజన కింద కూడా వేల కోట్ల రూపాయల విలువైన బీమా క్లెయిమ్‌లను పరిష్కరించామని చెప్పారు. ఈ సొమ్ము కూడా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోనే జమ అయ్యిందని వెల్లడించారు. "ముద్ర యోజన కింద లక్షలాది మంది యువత, చిన్న వ్యాపారులు ఎటువంటి హామీ లేకుండానే రుణాలు పొందారు. పెద్ద సంఖ్యలో మహిళలు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. అయితే డీఎంకే ప్రభుత్వ వైఖరి కారణంగా అనేక పేద కుటుంబాలు పీఎం ఆవాస్ యోజన ప్రయోజనాలను పొందలేకపోవడం దురదృష్టకరం. తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వం సరైన సర్వేలు నిర్వహించలేదు. అర్హులైన వారి పేర్లను పీఎం ఆవాస్ యోజన జాబితాలో చేర్చలేదు. ఒకవేళ ఈ పని సక్రమంగా జరిగి ఉంటే తమిళనాడులోని లక్షలాది కుటుంబాలకు పక్కా ఇళ్లు లభించి ఉండేవి. నేడు తమిళనాడులో మహిళల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మాదకద్రవ్యాలు, అక్రమ మద్యం వ్యాపారాల నెట్‌వర్క్ రోజురోజుకూ బలపడుతోంది. ఇటువంటి అసాంఘిక కార్యకలాపాలకు డీఎంకే ప్రభుత్వం రక్షణ కల్పించడం అత్యంత దురదృష్టకరం. తమిళనాడులో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పడితే అభివృద్ధి వేగం రెట్టింపు అవుతుంది." అని ప్రధాని మోదీ తెలిపారు.

తమిళనాడులో డీఎంకే ప్రభుత్వం సాగిస్తున్న దుష్పరిపాలనను ప్రజల ముందు ఎండగట్టాలని బీజేపీ కార్యకర్తలకు ప్రధాని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందని వారిని, అర్హులను గుర్తించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి పక్కా ఇల్లు లభించేలా తాను చూస్తానని హామీ ఇచ్చారు. ఇది మోదీ ఇస్తున్న గ్యారెంటీ అని స్పష్టం చేశారు. బూత్ స్థాయి సమావేశాల ద్వారా తొలిసారి ఓటు వేస్తున్న యువత, మహిళలు, రైతులు, మత్స్యకారులు, వృద్ధులను కలుస్తూ వారితో సంబాషణలు జరపడంపై దృష్టి సారించాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో జరిగిన కుంభకోణాలు, నెరవేర్చని హామీలకు సంబంధించిన సమగ్రమైన, వాస్తవ ఆధారాలతో కూడిన వివరాలను సేకరించి, వాటిని ప్రజలముందు ఉంచడం ద్వారా ఆ పార్టీ అవినీతిని, పాలనా వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

# భారత్ నౌకలకు టోల్ వసూల్ చేయడం లేదు - మా సామర్థ్యం ఏంటో అమెరికాకు తెలుసు : ఇరాన్

అమెరికా- ఇరాన్ యుద్ధంపై భారత్‌లోని టెహ్రాన్ రాయబారి మహమ్మద్ ఫతాలీ కీలక వ్యాఖ్యలు చేశారు. తమ డిమాండ్లను అంగీకరిస్తే అమెరికాతో మరోసారి చర్చలకు సిద్ధమేనని చెప్పారు. అలాగే హర్మూజ్ జలసంధి తమ దేశ ప్రాదేశిక జలాల్లో ఉందని తెలిపారు. భారత్‌తో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని, హర్మూజ్ నుంచి వెళ్లే ఆ దేశ నౌకల నుంచి ఎలాంటి టోల్ వసూలు చేయడం లేదని వెల్లడించారు. దిల్లీలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఫతాలీ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.

తమ ఉన్నతాధికారులు, ప్రతినిధి బృందం శాంతికి సిద్ధంగా ఉందని ఇరాన్ రాయబారి ఫతాలీ తెలిపారు. చర్చలకు కూడా సిద్ధమే, కానీ ఇరాన్ యుద్ధానికీ రెడీగా ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లో జరిగిన చర్చల్లో అణు కార్యక్రమం, ఆంక్షల ఎత్తివేత, యుద్ధ పరిహారం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. అయితే అమెరికా చేసిన చట్టవిరుద్ధమైన డిమాండ్ల వల్లే ఒప్పందం కుదరలేదు. ఇదే క్రమంలో హర్మూజ్ అంశంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ రాయబారి స్పందించారు. ఇరాన్ సామర్థ్యాల గురించి అమెరికాకు బాగా తెలుసని అన్నారు. యుద్ధానికి ముందు ఈ మార్గం తెరిచి ఉందని, కానీ దాడుల తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. హర్మూజ్ జలసంధిపై అమెరికా దిగ్బంధిస్తే అది అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘన అవుతుందని హెచ్చరించారు. హర్మూజ్ జలసంధి ఇరాన్ ప్రాదేశిక జలాల్లోనే ఉందని, ఆ జలాలను కాపాడుకోవడానికి తమకున్న హక్కులను వినియోగించుకుంటామని తెలిపారు. స్నేహపూర్వక దేశాలకు, ముఖ్యంగా భారత్‌కు హర్మూజ్ మార్గాన్ని తెరిచి ఉంచుతామని వివరించారు.

కష్టకాలంలో భారత్ ప్రభుత్వం, ప్రజలు చూపిన మద్దతుకు ఫతాలీ కృతజ్ఞతలు తెలిపారు. భారత ప్రజలు నిజంగా విశ్వసనీయులు, సహానుభూతి గలవారని అన్నారు. భారత్ ప్రభుత్వంతో తమకు మంచి సంబంధాలు ఉన్నాయని, ఆ దేశ నౌకలకు సురక్షిత ప్రయాణం కల్పించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇరాన్ విదేశాంగ మంత్రి భారత్‌ను అత్యంత సన్నిహిత మిత్ర దేశాలలో ఒకటిగా పేర్కొన్నారని తెలిపారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లో కూడా భారత్‌కు చెందిన ఎల్‌పీజీ నౌక జాగ్ విక్రం విజయవంతంగా హర్మూజ్ జలసంధి దాటింది. ఈ నౌకతో పాటు ఇప్పటికే మరో ఎనిమిది భారత నౌకలు కూడా సురక్షితంగా ఈ మార్గం దాటినట్లు సమాచారం.

ఒప్పందాలను ఉల్లంఘించిన అమెరికా- ఇజ్రాయెల్

అమెరికా, ఇజ్రాయెల్ ఒప్పందాలను ఉల్లంఘించాయని ఫతాలీ ఆరోపించారు. చర్చలు జరుగుతున్న సమయంలోనే దాడులు జరిగాయని, ఆసుపత్రులు, పాఠశాలలు వంటి మౌలిక సదుపాయాలపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. అన్ని తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. తమ దేశంపై అమెరికా-ఇజ్రాయెల్‌లు సంయుక్తంగా చేసిన దాడుల్లో 3375 మంది పౌరులు మృతి చెందినట్లు తెలిపారు. ప్రాణ నష్టంతో పాటు గణనీయమైన ఆస్తి నష్టం వాటిల్లిందన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా ఇరాన్‌పై వివిధ రకాల ఆంక్షలు విధించారని, అయినప్పటికీ దేశం స్వావలంబన దిశగా ముందుకు సాగిందని చెప్పారు. సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ సూచనలతో దేశీయ ఉత్పత్తిపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. పశ్చిమాసియా, గల్ఫ్ ప్రాంతాల్లో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అమెరికా హర్మూజ్ జలసంధిని నౌకాదళంతో నిరోధించే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో, పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారే అవకాశం ఉంది. మళ్లీ ఇరుపక్షాలు మధ్య ప్రత్యక్ష చర్చలు ఎప్పుడూ జరుగుతాయో కూడా స్పష్టత లేదు. దీంతో ఏ సమయంలో ఏం జరుగుతుందో అని ఆందోళన నెలకొంది.

# 'మహిళా సీఎంగా అలాంటి సలహా ఇచ్చినందుకు సిగ్గుపడాలి'- మమతపై అమిత్ షా ఫైర్

మహిళా ముఖ్యమంత్రి అయినప్పటికీ మమతా బెనర్జీ బంగాల్ సోదరీమణులకు భద్రతను కల్పించలేక పోయారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా మండిపడ్డారు. సంచలనం సృష్టించిన కోల్‌కతా ఆర్‌జీ కర్ రేప్ కేసుపై మమత స్పందిస్తూ, రాత్రి 7 తర్వాత ఇళ్ల బయటకు రావద్దని మహిళలకు సలహా ఇచ్చారని ఆయన విమర్శించారు. ఒక మహిళా సీఎంగా మహిళామణులకు ఆ విధమైన సలహా ఇచ్చినందుకు మమత సిగ్గుపడాలని షా ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో మహిళలకు భద్రతను కల్పించడంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ప్రభుత్వం విఫలమైందన్నారు. సోమవారం బీర్భూమ్ జిల్లా మయూరేశ్వర్, ఖేరాసోల్, పశ్చిమ్ బర్ధమాన్ జిల్లా రాణీ గంజ్‌లలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో అమిత్ షా ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే, యువతులు అర్ధరాత్రి 1 గంటలకూ స్కూటర్‌పై ప్రయాణించే సురక్షిత పరిస్థితి బంగాల్‌లో వస్తుందన్నారు. సందేశ్ ఖాలి, ఆర్‌జీ కర్, దుర్గాపూర్ లా కాలేజ్ (దక్షిణ కోల్‌కతా లా కాలేజ్) తరహా పైశాచిక ఘటనలు ఇక జరగవని కేంద్ర హోంమంత్రి చెప్పారు.

"ఇప్పుడే నేను మమతా బెనర్జీ ప్రసంగం ఒకటి విన్నాను. అందులో ఆమె మెజారిటీ సామాజిక వర్గాన్ని భయభ్రాంతులకు గురిచేసేలా మాట్లాడుతున్నారు. ఈ ఎన్నికల్లో టీఎంసీ గెలవకుంటే, మెజారిటీ సామాజిక వర్గం మనుగడ సాధ్యం కాదని మమత అంటున్నారు. టీఎంసీ పాలనలోనే ముర్షిదాబాద్ అల్లర్లు జరిగాయన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. రామ నవమి వేడుకలపైనా దాడులు జరిగాయి. సరస్వతీ పూజపై నిషేధం విధించారు. అవన్నీ జరిగినప్పుడు మమత ఎక్కడికి పోయారు? రాష్ట్రంలోని మెజారిటీ సామాజిక వర్గాన్ని సీఎం మమత భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. దీదీ మేం ఎన్నో శతాబ్దాలుగా ఇదే దేశంలో నివసిస్తున్నాం. మమ్మల్ని బెదిరించడానికి మీరెవ్వరు? అయోధ్యలో రామ్ లల్లాను 550 ఏళ్ల పాటు టెంటు కింద ఉంచడానికి మమతా బెనర్జీ లాంటి నేతలే కారకులు. చివరకు ప్రధాని మోదీ సారథ్యంలోనే అయోధ్య రామమందిరం నిర్మాణం జరిగింది. మమతా బెనర్జీ తొత్తు హుమయూన్ కబీర్ బంగాల్‌లో బాబ్రీ మసీదును నిర్మించాలని కోరుతున్నారు. కానీ అందుకు బీజేపీ అస్సలు అనుమతించదు" అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు.

## కేసీఆర్‌కు మంత్రి సీతక్క లీగల్ నోటీసులు - 48 గంటల్లోకి ఆ పోస్టులు తొలగించాలని డిమాండ్

అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలుపై ఆరోపణలు విషయంలో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలంగాణ మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క లీగల్ నోటీసులు పంపారు. నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్ఠకు భంగం వాటిల్లేలా బీఆర్‌ఎస్ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్ల కొనుగోలు ప్రక్రియను తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ నిర్వహించిందని సీతక్కతెలిపారు.

టెండర్ వాల్యుయేషన్ కమిటీ నిర్ణయాల ప్రకారం కాంట్రాక్ట్ ఇచ్చినట్లు ఆమె నోటీసుల్లో పేర్కొన్నారు. ఇందులో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. మొత్తం టెండర్ విలువ రూ.44 కోట్లు ఉంటే అందులో రూ.30 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని.. తెలిపారు. బీఆర్‌ఎస్ పార్టీ అధికారిక సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి కేసీఆర్ బాధ్యత వహించాలని సీతక్క డిమాండ్ చేశారు. 48 గంటల్లో పోస్టులు తొలగించి కేసీఆర్ క్షమాపణ చెప్పాల్సిందేనని ఆమె పేర్కొన్నారు. లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటానని లీగల్ నోటీసులో సీతక్క వెల్లడించారు. అసలేంటీ వివాదం : చిన్నారులకు విద్యతో పాటు, పౌష్టికాహారాన్ని అందించే అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం రూ.44 కోట్లు వెచ్చించి సెల్‌ఫోన్లను అందించింది. గర్భిణులు, బాలింతలకు, పిల్లలకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందించటంలో అంగన్‌వాడీ కేంద్రాలు ముఖ్యపాత్ర పాత్ర పోషిస్తున్నాయి. పిల్లల హాజరు, పౌష్టికాహారం అందించే వివరాలను సెల్‌ఫోన్లలో టీచర్లు ఎంటర్ చేస్తున్నారు. పోషణ్, ఎన్ఎస్‌టీఎస్ అనే యాప్‌ల ద్వారా గర్భిణుల, బాలింతల ఫేస్ రికగ్నిషన్ కోసం ఫొటో తీయాల్సి ఉంటుంది. అదేవిధంగా యుక్త వయసు పిల్లలకు పోషకాలను అందించాలనే ఉద్దేశంతో పల్లీ పట్టి అందిస్తున్నారు. ఈ వివరాలను కూడా అంగన్‌వాడీ టీచర్లు యాప్‌లో ఎంటర్ చేయాల్సి ఉంటుంది.

అంగన్‌వాడీ టీచర్లకు గతంలో సెల్‌ఫోన్లు అందించగా వాటికి 5జీ స్థాయి నెట్‌వర్క్ సామర్థ్యం లేదు. దీంతో సిగ్నల్ సరిగా ఉండని ప్రాంతాల్లో టీచర్లు వాటిని ఉపయోగించటంలో ఇబ్బందులు ఎదురయ్యాయి. పోషణ్ యాప్‌ను వినియోగించటం సెల్‌ఫోన్లతో సాధ్యపడేది కాదు. భద్రాద్రి కొత్తగూడెం లాంటి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉండటంతో సెల్‌ఫోన్లకు సిగ్నల్ సరిగా ఉండదు. ఆ ప్రాంతాల్లో సెల్‌ఫోన్లు పనిచేయక పోవటంతో టీచర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో అందించిన స్మార్ట్‌ఫోన్లకు అనేక సమస్యలు ఉత్పన్నం అవటంతో వినియోగించలేదు. ఈ సమస్య కారణంగా ప్రభుత్వం అధునాతన ఫీచర్లు ఉన్న నూతన సెల్‌ఫోన్లను అందించింది. అంగన్‌వాడీ టీచర్లకు నూతన సెల్‌ఫోన్లు అందించే ప్రక్రియ మొదలైంది. సెల్‌ఫోన్ల ద్వారానే అంగన్ వాడీ టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండటంతో వాటి అవసరం ఎంతో ఉంది. అయితే సెల్‌ఫోన్ల కొనుగోలు విషయంలో 30 కోట్ల అవినీతి జరిగిందని బీఆర్‌ఎస్ పార్టీ ఆరోపిస్తూ ప్రభుత్వంపై పలు విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా తనపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతిష్ఠకు భంగం కలిగే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారని వాటిని తొలగించి, క్షమాపణలు చెప్పాల్సిందేనని బీఆర్‌ఎస్ అధినేతకు సీతక్క నోటీసులు పంపించారు. ఎందుకు లీగల్ నోటీసులు పంపించారు : కేసీఆర్‌కు సీతక్క లీగల్ నోటీసులు పంపడంపై బీఆర్‌ఎస్ నేత మన్నె క్రిశాంక్ స్పందించారు. అంగన్వాడీ టీచర్ల స్మార్ట్‌ఫోన్లలో అవినీతి జరిగిందని ఆరోపించారు. 35,310 స్మార్ట్‌ఫోన్ల కోసం రూ.54 కోట్లకు టెండర్ ఇచ్చారని, స్మార్ట్‌ఫోన్లపై రూ.24 కోట్లే ఖర్చు చేశారని, మిగిలిన రూ.30 కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. 4జీ ఫోన్లు ఇస్తూ 5జీ ఫోన్లు ఇస్తున్నామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. సమాధానం చెప్పమంటే సీతక్క చెప్పుతో కొడతామంటున్నారని, తాము అడిగిన ప్రశ్నలకు కేసీఆర్ క్షమాపణ చెప్పాలని సీతక్క అంటున్నారని పేర్కొన్నారు. సీతక్క కేసీఆర్‌కు ఎందుకు లీగల్ నోటీసులు పంపించారని ప్రశ్నించారు.

## కాల్పుల విరమణ వేళ హర్మూజ్ దాటిన తొలి భారతీయ నౌక- రేపటికల్లా ఎల్‌పీజీతో భారత్‌కు 'జగ్ విక్రమ్' : కేంద్రం

జగ్ విక్రమ్ అనే భారత నౌక 20,400 మెట్రిక్ టన్నుల ఎల్‌పీజీతో ఏప్రిల్ 14కల్లా గుజరాత్‌లోని కాండ్లాకు చేరుకుంటుందని పోర్టులు, నౌకాయానం, జలమార్గాల శాఖ అదనపు కార్యదర్శి ముకేశ్ మంగళ్ వెల్లడించారు. 24 మంది సిబ్బందితో కూడిన జగ్ విక్రమ్ నౌక ఏప్రిల్ 11నే హర్మూజ్ జలసంధిని దాటిందని ఆయన తెలిపారు. అమెరికా - ఇరాన్ మధ్య 14 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన తర్వాత హర్మూజ్ మీదుగా వస్తున్న తొలి భారత నౌక ఇదేనన్నారు. గత 24 గంటల వ్యవధిలో గల్ఫ్ సముద్ర జలాల్లో భారత జెండా కలిగిన నౌకలు, భారతీయ నావికులపై ఒక్క దాడి కూడా జరగలేదని ముకేశ్ మంగళ్ చెప్పారు. సోమవారం వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు నిర్వహించిన సంయుక్త మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 2,177 మంది భారతీయ నావికుల సురక్షిత ప్రయాణానికి తమ శాఖ ఏర్పాట్లు చేసిందన్నారు. గల్ఫ్‌లో గత 24 గంటల్లోనే 93 మంది భారతీయ నావికుల కోసం సురక్షిత ప్రయాణ ఏర్పాట్లు చేశామని ముకేశ్ పేర్కొన్నారు. "నావికుల సంక్షేమానికి మేం కట్టుబడి ఉన్నాం. ఇందుకోసం నిరంతరాయంగా సముద్రజలాల్లో ఆపరేషన్లు నిర్వహిస్తున్నాం. భారత విదేశాంగ శాఖ, గల్ఫ్ పరిధిలోని భారతీయ మిషన్లు, సముద్ర జల రవాణాతో ముడిపడిన విభాగాలు, సంస్థలతో సమన్వయం చేసుకుంటున్నాం. గల్ఫ్‌లో చిక్కుకున్న అన్ని భారతీయ నౌకలను తీసుకొచ్చే ఏర్పాట్లు చేస్తున్నాం. వీలైనంత త్వరగా వాటిని హర్మూజ్ దాటించి భారత్‌కు తీసుకొస్తాం. ప్రస్తుతానికి భారత్‌కు చెందిన 15 నౌకలు గల్ఫ్ సముద్ర జలాల్లో ఉన్నాయి" అని కేంద్ర నౌకాయాన శాఖ అదనపు కార్యదర్శి ముకేశ్ మంగళ్ తెలిపారు. భారత్‌లో తగినంత ఎల్‌పీజీ స్టాక్ ఉందని, సిలిండర్ల పంపిణీ నిలకడగా జరుగుతోందని కేంద్ర పెట్రోలియం - సహజ వాయువు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. దేశ ప్రజలంతా బాధ్యతాయుతంగా ఎల్‌పీజీని వినియోగించాలని, భయాందోళనతో గ్యాస్ బుకింగ్స్ చేయొద్దని సూచించారు. ఇకపైనా ఎల్‌పీజీ సిలిండర్ల పంపిణీ నిరాటంకంగా జరుగుతుందని ఆమె భరోసా ఇచ్చారు. ఎల్‌పీజీ నిల్వలపై భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తోందని, దేశవ్యాప్తంగా ప్రజలకు సిలిండర్ల సప్లైలో అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేస్తోందని సుజాత శర్మ చెప్పారు. దేశంలోని ఎల్‌పీజీ కస్టమర్లలో దాదాపు 99 శాతం మంది ఐవీఆర్‌ఎస్, ఎస్ఎంఎస్, వాట్సాప్, మొబైల్ అప్లికేషన్ల వంటి డిజిటల్ వేదికల ద్వారా సిలిండర్లు బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. దీనివల్ల ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్ల కేంద్రాలకు జనం రద్దీ తగ్గుతుందని, వేగవంతంగా సిలిండర్ల డెలివరీకి అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాలపై అందిస్తున్న రాయితీలను కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఎలక్ట్రిక్ త్రీ వీలర్లపై అందించే సబ్సిడీకి సంబంధించిన టర్మినల్ తేదీని 2028 మార్చి వరకు పొడిగించామని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ అదనపు కార్యదర్శి హనీఫ్ ఖురేషి తెలిపారు. ఇక టూవీలర్లపై రాయితీ పొడిగింపు 2026 జులై వరకు అమల్లో ఉంటుందన్నారు. ప్రధాని మోదీ ఆదేశాల మేరకు తాము గల్ఫ్ దేశాలతో కమ్యూనికేషన్‌ను బలోపేతం చేస్తున్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఇందులో భాగంగానే భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ఏప్రిల్ 11, 12 తేదీల్లో యూఏఈలో పర్యటించి, అక్కడి ప్రభుత్వ పెద్దలను కలిశారని ఆయన తెలిపారు. పశ్చిమాసియా సైనిక ఘర్షణ వేళ భారతీయులకు భద్రత కల్పించినందుకు యూఏఈ పాలకులకు భారత విదేశాంగ మంత్రి ధన్యవాదాలు చెప్పారన్నారు.

## రాజకీయం చేయకండి: రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి విజ్ఞప్తి

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో స్పందించారు. డీలిమిటేషన్, మహిళల రిజర్వేషన్లను రాజకీయం చేయవద్దని ఆయన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డిని కోరారు. డీలిమిటేషన్ ప్రక్రియతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగబోదని హామీ ఇచ్చారు. మేం కూడా దక్షిణాది రాష్ట్రంలోనే ఉన్నామని వ్యాఖ్యానించారు. ఇక్కడి రాష్ట్రాలకు తాము ఎట్టి పరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమని హామీ ఇచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ జరుగుతుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈ ప్రక్రియకు రెండేళ్ల సమయం పడుతుందని తెలిపారు. కాబట్టి ఈ ప్రక్రియను ఎవరు కూడా రాజకీయం చేయవద్దని కోరారు.

దక్షిణాది నుంచి ప్రస్తుతం కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రమంత్రులు అయ్యారని, డీలిమిటేషన్ జరిగితే చప్రాసీ పదవి కూడా రాదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని, ఈ వ్యాఖ్యలపై మీరేం సమాధానం చెబుతారని కిషన్ రెడ్డిని మీడియా ప్రతినిధులు ప్రశ్నించారు. దానికి కిషన్ రెడ్డి స్పందిస్తూ, రేవంత్ రెడ్డి వారానికి ఒకసారి ఢిల్లీకి వెళుతున్నారని, ఎందుకు అలా వెళుతున్నారో ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. కానీ కాంగ్రెస్ పార్టీలో ఏ పదవి కావాలన్నా ఆయన ఢిల్లీకి డబ్బులు మోసుకెళుతున్నారని ఆరోపించారు. కానీ బీజేపీలో అలా ఉండదని అన్నారు. అందుకే ఆయన చప్రాసీ వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

## రేవంత్ రెడ్డి ప్రతిపాదనలు రాజ్యాంగ విరుద్ధం: బండి సంజయ్

రాజ్యాంగ పునాదులను కాంగ్రెస్ బలహీనపరుస్తోందని విమర్శించారు. అంబేద్కర్ జయంతికి ముందే ఆయన ఆశయాలను కించపరిచేలా ముఖ్యమంత్రి మాట్లాడటం బాధాకరమని, అంబేద్కర్ బతికుంటే కాంగ్రెస్‌ను దేశం నుంచి బహిష్కరించేవారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకమని విమర్శించారు. గత 50 ఏళ్లలో 33 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించిన ఆయన, గతంలో పార్లమెంట్‌లో బిల్లు కాపీలు చించివేసిన ఆర్జేడీ, సమాజ్‌వాదీ పార్టీలతో కాంగ్రెస్ పొత్తులు పెట్టుకోవడంపై నిలదీశారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రతి రాష్ట్రంలో 50 శాతం సీట్లు పెంచాలని ప్రధాని మోదీ నిర్ణయించారని, ఇది అభివృద్ధిలో అందరినీ భాగస్వాములను చేయడమేనని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ విభజన రాజకీయాలకు నిదర్శనమని, ఇప్పటికైనా రాజ్యాంగ విలువలపై గౌరవంతో మాట్లాడాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# 99 రోజులప్రగతి ప్రణాళిక అరేవ్ ఆలేవ్,రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.







**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**యాదగిరిగుట్ట మండలం సైదాపూ ర్ గ్రామంలో 99 రోజుల ప్రగతి ప్ర ణాళిక కా ర్యక్రమంలో భాగంగా అరే వ్ ఆలెవ్,రోడ్డు భద్రతపై అవ గాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా తెలంగాణరాష్ట్ర ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మె ల్యే బీర్ల అయిల య్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామా నికిచెందినగ్రామ ఉపసర్పంచ్ వెం కట్ రెడ్డి,బీర్ల శంకర్ గ్రామంలో ఉ న్న ప్రతి వాహనదారుడికి ఉచితం గాహెల్మెట్స్ ని పంపిణీ చేశారు. తర్వాత వరిధాన్యం కొను గోలు కేంద్రాన్ని ప్రారంబించారు.రోడ్డు భద్రత పై అవగహన కార్యక్ర మంలో బీర్ల అయిలయ్య మాట్లా డుతూ... ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు రోజు రోజుకీ పెరుగుతున్నాయని,ము ఖ్యంగా నిర్ల క్ష్యం,అధిక వేగం,హె ల్మెట్ వినియోగం లేకపోవడం వల్లఅమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్నామని తెలిపారు.ప్రతివాహనదారుడు తప్పనిసరి గా హెల్మెట్ ధరించాలని,ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిం చాలని సూచించారు.ప్రాణం విలువైనది కుటుం బానికి మీరు అవసరం అనే సందేశంతో ప్రతి ఒక్క రూ జాగ్రత్తగా వాహనా లు నడపాలని కోరారు. యువత ముఖ్యంగా వేగానికి లో నుకాకుండా బాధ్యతతో డ్రైవింగ్ చేయాలని,మద్యం సేవించి వాహ నాలు నడపడం పూర్తిగామాను కోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజల భద్రత కోసం పలు చర్యలు తీసుకుంటుందని, అందులో భాగంగానే హెల్మెట్ల ను ఉచితంగా పంపిణీ చేస్తున్నా మని తెలిపారు. గ్రామాల్లో కూడా రోడ్డు భద్ర తపై అవగాహన పెంచ డం చాలా అవసరమని చెప్పా రు.అలాగే,ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణా లను కూడా కాపాడాలని పిలుపు నిచ్చారు.

# ఎరైవ్ ఏ లైవ్ నినాదంతో రోడ్డు భద్రత అవగాహన సదస్సు.



ముఖ్య అతిథులుగా హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ... రోడ్డు ప్రమాదాలు కుటుం బాల్లో తీరని విషాదాన్ని మిగిలుస్తున్నా యని ఆవే దన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఎరైవ్ ఏ లైవ్ నినా దాన్ని ఆచరించి క్షేమంగా గమ్యం చేరాలని సూచించారు.ద్విచక్ర వా హన దారులు తప్పనిసరిగా హెల్మె ట్ ధరించాలని,కారులో ప్రయాణిం చేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడ పరాదని,ట్రాఫిక్ నిబంధనలుతప్ప క పాటించాలని పిలుపునిచ్చారు. యువత రోడ్డు భద్రత నియమాల పై పూర్తి అవగాహనతో ఉండాలని ప్రాణా లు విలువైనవని గుర్తించా లని కోరారు.రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత ప్రజలందరూ భద్రతనియమాలుపాటించి,ప్రాణా లను కాపాడుకోవాలని కోరారు. రోడ్డు భద్రత,ట్రాఫిక్ నియమ ని బంధనలు పా టించాలని,మన భద్రత మన చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు.రోడ్డు భద్ర త ట్రాఫిక్ నియమాలు పా టియాలని ప్రతిజ్ఞ చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇం చార్జ్ కమిషనర్ కొండలరావు,పిసి సి డెలిగే ట్ తంగల్పల్లి రవికుమా ర్ రాష్ట్ర పిసిసి కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్,మాజీ చైర్మన్ బ ర్రె జహంగీర్. వార్డ్ ప్రజలు,యువ త అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పట్టణ 35 వవార్డు ఆర్బి నగర్‌లో ఎరైవ్ ఏ లైవ్ నినాదంతో రోడ్డు భద్రత అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథులుగా అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మహే ష్ భగవత్,ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎంపీ చామ లకిరణ్ కుమార్ రెడ్డి,జిల్లా అదనపు కలెక్ట ర్ భాస్కర్ రావు,జిల్లా ఎస్పీ ఆకాం క్ష్ యాదవ్,మున్సిపల్ చైర్మన్ తం గళ్ళపల్లి శ్రీవాణిరవి కుమార్,డి ఎస్పీ రవీందర్ యాదవ్,సీఐ రమే ష్,

## ఆదివాసీ, గిరిజనుల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్.. ఆదివాసీ, గిరిజన ,ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పన కు అడ్డంకిగా ఉన్న సమస్యల పరిష్కారం పైన ప్రత్యేక దృష్టి సారిస్తానని ఆయన తెలిపారు. ఆదివాసీ, గిరిజన,ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి పనుల పైన మంత్రి సీతక్క నేతృత్వంలో గిరిజన,ఆదివాసీ ఎమ్మెల్యేల బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో కలిసి పలు సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతు ఆదివాసీ,గిరిజనుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాం ల నిర్మాణంపైన దృష్టి సారిస్తామని వారికి సీఎం హామీ ఇచ్చారు. వీటి ద్వారా తాగు, సాగు నీటి అవసరాలను తీర్చవచ్చునని ఆయన అన్నారు. చెక్ డ్యాం లు, రహదారుల నిర్మాణం కోసం అటవీ శాఖ నుంచి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వీలైనంత త్వరగా అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చేలా చూస్తానన్నారు. ఆదివాసీ,గిరిజన రైతులు సాగు చేస్తున్న భూముల్లో బోర్లు వేయడానికి అనుమతులు ఇవ్వాలని చేసిన విజప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. అటవీశాఖ



అభ్యంతరాల వల్ల రహదారుల మరమ్మత్తులు ఆలస్యం అవుతాయని, కొన్ని చోట్ల కొత్త రహదారులకు అనుమతులు ఇవ్వడం లేదని వారు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. వీలైనంత త్వరగా వీటిపైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోటా పెంచే విషయాన్ని పరిశీలిస్తామని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు.ఐటీడీఏ లను మరింత బలోపేతం చేస్తామన్న ముఖ్యమంత్రి ఆదివాసీ, గిరిజనులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసిన వారిలో ఉన్నారు.

## తక్షణమే చీకటి ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలి




కిసాన్ న్యాయ సత్యాగ్రహ దీక్ష విరమించే కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ పిలుపుమేరకు వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొరివి పరమేష్ ఆధ్వర్యంలో గత పది రోజుల నుండి పోచమ్మ మైదాన్ సెంటర్లో రైతులకు కేంద్రం అన్యాయం చేస్తుందంటూ చేపట్టిన దీక్ష విరమణ కార్యక్రమకి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర మోడీ ప్రభుత్వం ఇక్కడ రైతులను మోసం చేస్తూ విదేశాలలో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ తక్షణమే చీకటి ఒప్పందాలు వెంటనే విరమించుకోవాలని లేనిపక్షంలో దేశవ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆదరణలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాజనాల శ్రీహరి అన్నారు ఈ కార్యక్రమంలో వరంగల్ యువజన జిల్లా అధ్యక్షులు కొరవి రమేష్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దిలీప్ ~~~. జ.+. ~ సప్న. ఏలియా గౌడ్ తో పాటు నాయకులు వందమంది కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## తిరుమలలో డబ్బులు అడిగిన ఉద్యోగి తొలగింపు.



**తిరుమల,తెహల్కా న్యూస్ :**తిరుమల లగేజ్ సెంటర్లో భక్తుల నుంచి డబ్బులు వసూలు చేసిన మీడియా వైరల్ అయింది. దీనిపై టీటీడీ స్పందించి నరసింహారెడ్డి అనే ఔట్సోర్సు ఉద్యోగి ఈ అక్రమలకు పాల్పడినట్లు గుర్తించాం ఆయనను విధులు నుంచి తొలగించాం. ఉచిత సేవలకు భక్తులు ఎవరు డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని ఎవరైనా డబ్బులు అడిగితే విజిలెన్స్ కంట్రోల్ నెంబర్ 9866898630 కు ఫిర్యాదు చేయాలని టీటీడీ భక్తులు కు కోరింది.

## తిరుమలలో డబ్బులు వసూలు...!



**తిరుమల,తెహల్కా న్యూస్ :** తిరుమలలో శ్రీవారి దర్శనం కోసం వచ్చిన భక్తులకు లగేజీ టీటీడీ ఉచితంగా కొండపైకి తరలించే అందిస్తుంది. అక్కడ పనిచేసే సిబ్బంది కొందరు భక్తులు నుంచి ఒక బ్యాగుకు రూ. 10 నుంచి 50 వరకు వసూలు చేస్తున్నారు. దీనిని ఒక మీడియా తీయడంతో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది దీనిపై టీటీడీ అధికార ఎలా స్పందిస్తారో చూడాలని మరి

## మండలంలో వాలీబాల్ టోర్నమెంట్ ఘన ముగింపు - పాపిరెడ్డిగూడ విజేత-కర్రెడ్ల నరేందర్ రెడ్డి



**తెహల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 13 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో భాగంగా పార్లమెంట్ పరిధిలోని కేశంపేట మండలంలో నిర్వహించిన మండల్ లెవెల్ వాలీబాల్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది.ఈ టోర్నమెంట్‌ను కో-ఆర్డినేటర్లు కంచుకోట మహేష్,కర్రెడ్ల నరేందర్ రెడ్డి,యుగేందర్,దాసరి మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోటీలో పాపిరెడ్డిగూడ గ్రామం విజేతగా నిలవగా,కొండారెడ్డిపల్లి గ్రామం రన్నర్‌గా నిలిచింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ నరహరి హాజరై ఫైనల్ మ్యాచ్‌కు టాస్ వేయడంతో పాటు క్రీడాకారులను ప్రోత్సహించారు.యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని,మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యువ మోర్చా కార్యదర్శి కాణం ఉదయ్ కుమార్ గౌడ్,యువ మోర్చా అధికార ప్రతినిధి శివాజీ,నాయకులు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లగా గాండ్ల సమావేశానికి విచ్చేసిన ఆర్ కృష్ణయ్య



**కూకట్ పల్లి న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ ఏప్రిల్ 13** మూసాపేట్ ఆంజనేయ నగర్ సీతారాముల కళ్యాణ మండపం కమిటీ హాల్ తెల్లగా గాండ్ల సమావేశానికి విచ్చేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు పార్లమెంటు మెంబర్ ఆర్ కృష్ణయ్య విచ్చేసిన సందర్భంగా తెలంగాణ బీసీ వికాస్ సమితి సాధారణంగా స్వాగతిస్తూ ఈ సమావేశంలో ఆయనతో పాటు పాల్గొన్న బీసీ వికాస సమితి అధ్యక్షులు భాశెట్టి నర్సింగరావు గ్రేటర్ హైదరాబాద్ వైస్ ప్రెసిడెంట్ చిలక ప్రకాష్ ముదిరాజ్ సెక్రటరీ వి నారాయణ చారి, పండించారు, రవీందర్ గౌడ్ స్వామి యాదిలాల్ డోలక్ నర్సింగ్ రావు, రాజు, కృష్ణమూర్తి, తదితరులు ఈ సమావేశంలో పాల్గొనడం జరిగిందిజరిగింది.

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి

# చరిత్రాత్మక చట్టానికి రేపటితో ఏడాది పూర్తి



**ఏడాదిలో 5కోట్లకు పైగా భూభారతి పోర్టల్ సందర్శన**

**70 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్**

**3.80 లక్షల మందికి పాస్‌బుక్‌లు జారీ**

**లి పాతసర్వే పద్దతులకు స్వస్తి- రోవర్లతో సర్వే**

**ప్రతి సర్వే నెంబర్‌కు భూధార్**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

హైదరాబాద్ :- ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు.

ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన



రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు.

"నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది.

బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది.

ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం.

తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది.

ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు.

ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్ల ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం. ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది.

రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం. మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం.

జిల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం.

తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం.

భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం.

భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం."అని వివరించారు

## ఆ మహనీయుల ఆశయాలను కొనసాగిద్దాం

**డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ -- ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.**

ఎల్బీనగర్,హస్తినాపురం, ఏప్రిల్ 13, తెహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



హస్తినాపురం డివిజన్ పరిధిలోని లక్కీ హోటల్ వద్ద పలు ఎస్.సీ.నాయకులు నూతనంగా నెలకొల్పిన డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ మరియు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి విగ్రహాల నెలకొల్పే పనుల్లో పలు రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడడం జరిగింది. గత మూడు నెలల్లో ఇతర ప్రదేశాల్లో దాదాపు ఇతర ఆరు విగ్రహాలు నెలకొల్పడం జరిగింది. అట్టి విగ్రహాల భాగంలో ఎవరు ఎలాంటి ఇబ్బందులు సృష్టించలేదని తెలిపారు. కానీ ప్రస్తుతం ఇట్టి విగ్రహాలను నెలకొల్పే పనుల్లో భాగంగా కొన్ని అడ్డంకులు వచ్చిన వాటిని తట్టుకొని విగ్రహాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున కక్షసాధింపు ధోరణి లేకుండా సమన్యాయం పాటించాలని కోరారు. ఈ విగ్రహాల జోలికి ఎవరైనా వస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. ఇప్పటి నుండి ఇట్టి చౌరస్తాను నందనవనం అంబేద్కర్ చౌరస్తాగా పిలుద్దాం అని సుధీర్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు ఆందోజు సత్యంచారి,శ్రీనివాస్ నాయక్,నాగిరెడ్డి,నర్సింహా,కింగ్ మధు,గోపి మధు,రాజు గౌడ్,అనిత,మేడి యాదగిరి,పర్వతాలు,కృష్ణ,రెడ్డిమాల కృష్ణ,శ్రీశైలం,అయాజ్,శివ,వెంకట్,దయ్యాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భాగస్వామ్యంతోనే వికసిత భారత్: గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా

**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 13 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** రంగారెడ్డి జిల్లా చేగూరులోని కన్హా శాంతి వనం వేదికగా జరిగిన "మై భారత్ బడ్జెట్ క్వెస్ట్ఉ2026" గ్రాండ్ ఫినాలేలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా యువత పాత్రపై ప్రాముఖ్యతను రేఖాంకితం చేశారు. దేశ నిర్మాణంలో యువత కేవలం భవిష్యత్తే కాకుండా వర్తమానాన్ని మలిచే శక్తి అని ఆయన పేర్కొన్నారు. విధాన నిర్ణయాల్లో యువత భాగస్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని,వారి ఆలోచనలు బలమైన భారతదేశ నిర్మాణానికి దోహదపడతాయని అన్నారు. దేశవ్యాప్తంగా యువత ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమని,ఈ కార్యక్రమం యువతను పరిపాలనా ప్రక్రియతో అనుసంధానించే సమర్థవంతమైన వేదికగా నిలిచిందని తెలిపారు. విద్య,నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణలు,డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వంటి కీలక అంశాలపై యువత ఇచ్చిన సూచనలు దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తాయని గవర్నర్ అన్నారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత సృజనాత్మకత నిబద్ధత కీలకమని స్పష్టం చేశారు. "నారీ శక్తి: వికసిత భారత్ వాయిస్" అంశం ద్వారా మహిళల భాగస్వామ్యం, నాయకత్వం ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. యువ పార్లమెంట్ వంటి



కార్యక్రమాలు యువతలో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందిస్తాయని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, సుస్థిరాభివృద్ధికి యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా చెందిన కొట్ల రఘువీర్ రెడ్డికి వ్యవసాయ రంగంలో చేసిన వినూత్న ఆవిష్కరణకు గవర్నర్ అవార్డు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు నుంచి 550 మంది, తెలంగాణ నుంచి 350 మంది యువత పాల్గొన్నారు.

## నీటి భద్రతపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి=== మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి

**కౌతాళం తెహెల్కాన్యూస్:** కౌతాళం మండలం వల్లూరు గ్రామంలో నిర్వహించిన "సమగ్ర నీటి భద్రత ఉ సాగు నీటి సంఘాల బాధ్యత" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని,గ్రామ చెరువుకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఏప్రిల్ 6 నుండి జూలై 14 వరకు 100 రోజుల పాటు చేపట్టే ఈ కార్యక్రమం ద్వారా భూగర్భ జలాల నీటి మట్టాలను పెంచడం, చెరువులు, కాలువలు, చెక్ డ్యామ్‌ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నీటి వృధాను



అరికట్టిసాగునీటినిసమర్థవంతంగా వినియోగించేలా ప్రభుత్వంచర్యలుచేపడుతుండటం రైతులకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో చురుకైన పాత్ర ఉ రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన ఈశ్వర్ ముదిరాజ్



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 13 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** మహేశ్వరం మండల కేంద్రంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సోమవారం (13 ఏప్రిల్ 2026) మహేశ్వరం కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొని ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా మహేశ్వరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ ఆర్గనైజర్స్ తరఫున కాకి ఈశ్వర్ ముదిరాజ్‌కు క్రీడాకారులు ఘనంగా మెమొంటో అందజేశారు. రేపు ఉదయం 10 గంటలకు రైతు వేదిక వద్ద జరగనున్న మహేశ్వరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయనను ఆహ్వానించారు. అలాగే మహేశ్వరం గ్రామానికి చెందిన ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించిన షేక్ సోహెల్,సెకండ్ ఇయర్‌లో ఫస్ట్ ర్యాంకు సాధించిన షేక్ సాదిక్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వారి ప్రతిభను కొనియాడుతూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలు సాధించాలని ఆకాంక్షించారు. మహేశ్వరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపాలన 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సులో కూడా కాకి ఈశ్వర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ప్రజల్లో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొహమ్మద్ అబ్దుల్ జావిద్, అల్లే బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారిగల్ల లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, ఉప్పుగడ్డ గ్రామ సర్పంచ్ రాజు నాయక్, వార్డు సభ్యులు వత్తుల శాలిని సన్నీ కుమార్, ఆలయ కమిటీ డైరెక్టర్లు పోతర్ల తిరుపతయ్య యాదవ్, ఏపూరి సాయిలు, మైనార్టీ డిపార్ట్మెంట్ మండల చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్, సేవాదళ్ మండల అధ్యక్షులు శెట్టి అశోక్, సీనియర్ నాయకులు గదగూటి జంగయ్య ముదిరాజ్, పొట్ల చందు, కాకి మల్లేష్ ముదిరాజ్, వి. సురేష్ నాయక్, మునావత్ అనిల్ నాయక్, మోతే యాదయ్య, గగనం ఆంజనేయులు, శ్రీకాంత్ ముదిరాజ్, క్రికెట్ క్రీడాకారులు ముచ్చంతల శ్రీను, కాకి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హోమియోఫెస్ట్ 2026 బ్రోచర్ విడుదల.



**ఖైరతాబాద్, ఏప్రిల్ 13,తేహల్కా ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.** హోమియోపతి వైద్య పితామహుడు డా. శామ్యూల్ హానిమన్ 271 వ జయంతిలి ని పురస్కరించుకుని , హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్.ఎం.ఎ.టి), హిమాయత్ నగర్, హైదరాబాద్ వారు ప్రతియేటా నిర్వహించే హోమియో ఫెస్ట్ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 29 వ తేదీన ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ ఆడిటోరియం ఖైరతాబాద్ లో తెలంగాణ , ఆంధ్ర, కర్ణాటక లోని హోమియోపతిక్ వైద్య కళాశాల వైద్య విద్యార్థులు ( యు.జి మరియు పి.జి), ప్రాక్టీషనర్ల ను ఆహ్వానించి వివిధ పోటీలు నిర్వహిస్తున్నామని అసోసియేషన్ అధ్యక్షుడు డా.కె. గోపాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి డా. దుర్గాప్రసాద్ రావులు వివరించారు.

తరతరాలుగా ప్రజల ఆరోగ్యాలను, జీవితాలను మార్చే వైద్య తత్వానికి మార్గదర్శకుడైన ఆ మహనీయుడికి అర్పించే ఈ అర్థవంతమైన నివాళిలో భాగం కావాలని హెచ్.ఎం.ఎటి,హోమియో ఫెస్ట్ కార్యక్రమం తో అందరినీ భాగస్వాములను చెయ్యాలనే ఉద్దేశ్యంతో ఈ ఫెస్ట్ ను నిర్వహిస్తున్నామని డా.గోపాలకృష్ణ తెలియజేశారు. బ్రోచర్ స్పాన్సర్ శాంతి హోమియో గ్లోబల్ క్లినిక్స్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు ఈ'ఫెస్ట్' ద్వారా యువ వైద్యుల్లో ప్రతిభను ప్రోత్సహించే విధంగా సృజనాత్మకమైన అంశాలు, సైంటిఫిక్ సెషన్స్ ,క్విజ్, రీల్స్ , డ్రామా లాంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందించనున్నామని, ఈ కార్యక్రమం లో డా. యెన్. రామయ్య స్మారక ఉపన్యాసం పై బెంగళూరు కు చెందిన ప్రముఖ వెటరినరీ హోమియోపతి డా. పి. కె. నిజలింగప్ప ప్రసంగించనున్నారని డా దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం ఎ టి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు, ఉపాధ్యక్షుడు డా.ఎ.మాణిక్ ప్రభు, ట్రెజరర్ డా. వేణుగోపాల్ గౌరీ, సహాయకార్యదర్శులు డా.ఎన్. యస్. రఘురామ్, డా. సాయి శృతి.ఆర్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు డా, గౌతమ్ రాళ్లబండి, డా.చాముండేశ్వరి, మెంబర్స్, డా. కల్పన కృష్ణ కె, డా. హర్షిత పూరే, వివిధ ఫార్మసీ ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఏకాదశి పూజలు



**మంత్రాలయం తెహల్కా న్యూస్:** సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో ఏకాదశి పూజలను ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ఆలయ అర్చకులు నిర్మల్య విసర్జన మాత్రమే చేసి, భక్తులకు నిజరూప మూల బృందావన దర్శనాన్ని కల్పించారు. సంస్థాన పూజల్లో భాగంగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామీజీ పూర్ణబోధ మండపంలో బ్రహ్మ కర్చిత మూలరాముల విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఏకాదశి కావడంతో శ్రీమఠం లో ఎటువంటి సేవలు, అన్న ప్రసాద వితరణ జరగదు. ఏకాదశి కావడంతో శ్రీరాఘవేంద్ర స్వామి నిజ బృందవనాన్ని దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు.

# ప్రజావాణిలో 67 ఫిర్యాదులు - తక్షణ పరిష్కారానికి కలెక్టర్ ఆదేశాలు



**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 13 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి గారికి వివరించి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల సత్వర పరిష్కారం లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారులు అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రోజు అందిన ఫిర్యాదుల్లో రెవెన్యూ శాఖకు సంబంధించినవి 29 కాగా, ఇతర శాఖలకు సంబంధించినవి 38 ఉన్నాయి. మొత్తం 67 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ వేసవి కాలంలో తాగునీటి కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే గురుకులాలు, హాస్టళ్లలో అర్హత కలిగిన బాలికలందరికీ హెచ్‌పీవీ టీకా అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అదేవిధంగా 13-04-2026 నుండి 18-04-2026 వరకు నిర్వహించనున్న "అరైవ్-అలైవ్" రహదారి భద్రత కార్యక్రమం సందర్భంగా హాజరైన అధికారులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి (రెవెన్యూ), జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# 15 న జరిగే నారీ శక్తి ర్యాలీని విజయవంతం చేయండి.







## మాధురి చంద్ర.

**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** నారీశక్తి వందన్ అధినియంమహి ళా రిజర్వేషన్ బిల్లు సెప్టెంబర్ 20 23లో ఆమోదించబడిన చారిత్రా త్మక చట్టం,లోక్‌సభ మరియు రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33% రిజర్వేషన్‌ను కల్పిస్తుంది. ఇది రాజకీయ సాధికారతను పెం పొందిస్తూ,మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచడం,చట్టసభలలో మహిళల పాత్రను బలోపేతం చేయడం ద్వా రా వికసిత భారత్ నిర్మాణానికి దోహదపడుతుంది అనిజిల్లా కన్వీ నర్ మాధురి చంద్ర అన్నారు,

ఈ బిల్లును స్వాగతిస్తూ ఈ నెల 15-04-26రోజున గాంధీ పార్కు నుండి బాబు జగ్జీవన్ రావు చౌర స్తా వరకు మహా ర్యాలీని పార్టీ ల కు అతీతంగా మహిళా వైద్యులు, విద్యావంతులు,గృహిణులు,న్యా యవాదులు,ఉపాధ్యాయులు,క్రీ డాకారులు ముఖ్యంగా యువత ప్రతీ ఒక్కరు పాల్గొని 33 శాతం చట్టసభల్లోఈ రిజర్వేషన్ కు మద్ద తుగా మహిళలంతాపాల్గొని విజ యవంతం చేయాలని భువనగిరి పట్టణంలోని మహిళ న్యాయవా దులను,డాక్టర్లను,పురా ప్రముఖు లను కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని జి ల్లాలోని వివిధ వర్గాల సంబంధిం చిన మహిళలను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నారీశక్తి వందన్ అధినియం టోలి కో కన్వీనర్ వైజ యంతి,పట్నం కపిల్,కౌన్సిలర్ స్వర్ణలత,యాస్మిన్,మహిళా మో ర్చా నాయకురాలు మాధవి,మల్లి కా,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో హెల్త్ ఏటీఎంలు.. నిమిషాల్లో 130 రకాల పరీక్షలు!





ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య పరీక్షల కోసం గంటల తరబడి నిరీక్షించే అవస్థలకు, రిపోర్టుల కోసం రోజుల తరబడి ఎదురుచూసే ఇబ్బందులకు ముగింపు పలికేందుకు తెలంగాణ సర్కార్ సిద్ధమైంది. వైద్యారోగ్య శాఖను బలోపేతం చేయడంలో భాగంగా పేద రోగులకు వేగవంతమైన, నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా "హెల్త్ ఏటీఎం"లను అందుబాటులోకి తీసుకురానుంది. ఈ ఏటీఎంల ద్వారా కేవలం నిమిషాల వ్యవధిలోనే దాదాపు 130 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని ఇప్పటికే పైలట్ ప్రాజెక్టుగా హైదరాబాద్‌లోని కింగ్ కోఠి, మలక్‌పేట ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రారంభించారు. అక్కడ ఈ యంత్రాలు అద్భుతమైన ఫలితాలను ఇవ్వడంతో అధికారులు పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. హెల్త్ ఏటీఎంల ద్వారా వచ్చిన పరీక్ష ఫలితాలను, టీ-డయాగ్నోస్టిక్స్, ప్రముఖ ప్రైవేట్ ల్యాబ్‌ల రిపోర్టులతో పోల్చి చూడగా, ఫలితాల్లో కచ్చితత్వం ఉండటంతో ఈ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పేద, సామాన్య ప్రజలకు వేల రూపాయలు ఖర్చయ్యే కీలక వైద్య పరీక్షలు ఇకపై సులభంగా, వేగంగా అందనున్నాయి. క్లౌడ్ ఆధారిత టెక్నాలజీతో పనిచేసే ఈ హెల్త్ ఏటీఎంల ద్వారా బీపీ, ఈసీజీ, శరీరంలోని కొవ్వు శాతం, ఆక్సిజన్ స్థాయిలు, ఉష్ణోగ్రత వంటి 65 రకాల ప్రాథమిక పరీక్షలను నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. వీటితో పాటు రక్త నమూనాల ద్వారా గ్లూకోజ్, హిమోగ్లోబిన్, లిపిడ్ ప్రొఫైల్, కాలేయం, కిడ్నీ పనితీరు, థైరాయిడ్ వంటి కీలక పరీక్షలు కూడా నిర్వహిస్తారు. అంతేగాక గర్భిణుల కోసం ఫీటల్ డాప్లర్, చర్మ వ్యాధుల నిర్ధారణకు డెర్మాస్కోప్ వంటి ప్రత్యేక సదుపాయాలు కూడా ఇందులో ఉన్నాయి. ఈ వ్యవస్థను మరింత పారదర్శకంగా, రోగికి సౌకర్యవంతంగా మార్చేందుకు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఆభా)తో అనుసంధానించారు. దీనివల్ల రోగి చేయించుకున్న ప్రతి పరీక్ష రిపోర్ట్ డిజిటల్ రూపంలో వారి అభా కార్డులో భద్రంగా ఉంటుంది. పరీక్ష పూర్తయిన వెంటనే రిపోర్టులు నేరుగా రోగి మొబైల్ ఫోన్‌కు వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా చేరతాయి. సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన లేని గ్రామీణ ప్రజలకు సహాయపడేందుకు ప్రతి ఏటీఎం వద్ద ప్రత్యేక సిబ్బందిని నియమించనున్నారు. అయితే, ఒక రోగికి అన్ని పరీక్షలు పూర్తి చేయడానికి దాదాపు 45 నిమిషాల నుంచి గంట సమయం పడుతుండటం పైలట్ ప్రాజెక్టులో ఒక సవాలుగా నిలిచింది. ఈ సమస్యను అధిగమించడానికి, రద్దీ ఎక్కువగా ఉండే ప్రధాన ఆసుపత్రుల్లో రెండు లేదా మూడు హెల్త్ ఏటీఎం యూనిట్లను ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదించారు. త్వరలోనే ఈ సదుపాయాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులకు విస్తరించేందుకు వైద్యారోగ్య శాఖ ఏర్పాట్లు చేస్తోంది.

# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్: తెలంగాణకు చెందిన మోస్ట్ వాంటెడ్ మావో నేత 'రూపి' హతం

ఛత్తీస్‌గఢ్‌లోని నక్సల్ ప్రభావిత కాంకేర్ జిల్లాలో భద్రతా దళాలు జరిపిన భారీ సెర్చ్ ఆపరేషన్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. చోటే బెటియా పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారన్న పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి.

ఈ ఘటనలో పార్థాపూర్ ఏరియా కమాండర్, మోస్ట్ వాంటెడ్ మావో నేత 'రూపి' అలియాస్ రంగబోయిన భాగ్య అక్కడికక్కడే మృతి చెందారు. ప్రభుత్వం ఆమెపై గతంలోనే రూ. 25 లక్షల రివార్డు ప్రకటించింది. హతమైన రూపి, 2025లో ఎన్‌కౌంటర్‌లో మరణించిన మావోయిస్టు అగ్రనేత విజయ్ రెడ్డి భార్య కావడం గమనార్హం.

ఈ ఎన్‌కౌంటర్ అనంతరం ఘటనా స్థలం నుండి ఒక ఆటోమెటిక్ తుపాకీతో పాటు విప్లవ సాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు కాంకేర్ ఎస్పీ నిఖిల్ రాఖేచా వెల్లడించారు. కాల్పుల సమయంలో మరో 10 మంది మావోయిస్టులు తప్పించుకోగా, వారి కోసం మాచ్‌పల్లి అడవుల్లో గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశారు.

తాజా ఘటనపై బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ స్పందిస్తూ, అడవుల్లో ఉన్న మావోయిస్టులకు సమయం చాలా తక్కువగా ఉందని, ఇప్పటికైనా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని హెచ్చరించారు. హింసా మార్గాన్ని వీడి గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని ఆయన మరోసారి పిలుపునిచ్చారు. హతమైన రూపి స్వస్థలం తెలంగాణలోని సిద్ధిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామం. ఆమె వయసు 46 సంవత్సరాలు. 2004లో మావోయిస్టు పార్టీలో చేరిన ఆమె తొలుత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పని చేశారు. ఆ తర్వాత అబూజ్‌మడ్ వంటి కఠినమైన ప్రాంతాల్లో విధులు నిర్వహించారు.

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన క్రియాశీల మావోయిస్టుల జాబితాలో కూడా ఆమె పేరు ఉంది. గతంలో లొంగిపోవాలని పోలీసులు పలుమార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ, ఆమె సాయుధ పోరాటాన్నే కొనసాగించారు. కీలకమైన ఏరియా కమాండర్ మరణించడంతో మావోయిస్టు నెట్‌వర్క్‌కు తీరని లోటు అని భద్రతా దళాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం ఆ ప్రాంతంలో అదనపు బలగాలతో వేట కొనసాగుతోంది.

# అరైవ్ అలైవ్- థీమ్‌తో రోడ్డు భద్రతపై అవగాహన -ఆటో డ్రైవర్లకు కరపత్రాలు విడుదల"





**తెహెల్కా రంగారెడ్డి జిల్లా ఏప్రిల్ 13 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అరైవ్ అలైవ్- థీమ్‌తో రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో,ఆటో డ్రైవర్లకు రవాణా శాఖ సూచనలతో కూడిన కరపత్రాలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్లు ప్రయాణికుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ,అతివేగం,ఓవర్‌లోడింగ్,నిర్లక్ష్య డ్రైవింగ్ వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. రవాణా శాఖ అధికారులు రూపొందించిన ఈ కరపత్రాల్లో ట్రాఫిక్ నియమాలు,భద్రతా సూచనలు,అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు వివరంగా ఉన్నాయి. ఈ కరపత్రాలను డ్రైవర్లకు పంపిణీ చేసి అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# మంత్రాలయం సిఐ గా దస్తగిరి బాబు



**మంత్రాలయం తెహెల్కా న్యూస్ :-** మంత్రాలయం నూతన సిఐగా దస్తగిరి బాబు సోమవారం సాయంత్రం పదవి బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలకు , బాల్య వివాహాలకు అరికట్టేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. అంతకుముందు రాఘవేంద్ర స్వామి దర్శించుకున్నారు. మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున , మాధవరం ఎస్ఐ విజయకుమార్ లు శాలువా కప్పి పుష్పగుచ్చ ఇచ్చి స్వాగతం పలికారు. వారి తో పాటు హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ , మల్లికార్జున , మురళి రెడ్డి , కానిస్టేబుల్ సోమశేఖర్ , పరమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు.



**యాదాద్రి భువనగిరి. తేహెల్క న్యూస్:** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కా ర్యక్రమంలో స్థానిక సంస్థల అదన పు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి,వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 65 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల ను సంబంధిత అధికారులు పెం డింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్క రించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 46, పిడి హౌసింగ్ 4,సర్వేల్యాండ్ 4,జిల్లా పంచాయతీ 3 శిశు సంక్షేమం2,జి ల్లా గ్రామీణ అభివృద్ధి2,సివిల్ సప్లై కో-ఆపరేటివ్,డి పి ఆర్ఓ,మార్కె టింగ్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ,జెడ్పీ సి.ఈ.ఓ శోభారాణి,జిల్లా గ్రామీణ అభివృ ద్ధి అధికారి నాగిరెడ్డి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# చర్లపల్లి టెకీ ఫ్యామిలీ సూసైడ్ కేసులో బిగ్ ట్విస్ట్..!

హైదరాబాద్ శివారు చర్లపల్లిలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయశాంతి రెడ్డి తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆస్తి కోసం తన అత్తమామలు, బామ్మర్ది పెట్టిన మానసిక క్షోభ తట్టుకోలేకే తన భార్య ఈ దారుణ నిర్ణయం తీసుకుందని భర్త సురేందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ ఏడాది జనవరి 31న విజయశాంతి రెడ్డి (38), ఆమె కుమార్తె చైతన్య రెడ్డి (18), కుమారుడు విశాల్ రెడ్డి (17) చర్లపల్లి-ఘట్‌కేసర్ మధ్య గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే.

ఈ ఘటనపై తాజాగా మేడిపల్లి పోలీసులను ఆశ్రయించిన సురేందర్ రెడ్డి.. తన అత్త పుష్పలత, బామ్మర్ది చిరంజీవి, అతని భార్యపై తీవ్ర ఆరోపణలు చేశారు. "నా భార్య, పిల్లలు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాళ్లు కాదు. సొంతవాళ్లే నమ్మించి మోసం చేశారు. ఆస్తి కోసం తీవ్రంగా వేధించి, మానసికంగా కుంగదీసి వారి చావుకు కారణమయ్యారు" అని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారు చనిపోయిన 25 రోజులకే అత్త, బామ్మర్ది కలిసి తనను ఆస్తి కోసం బెదిరించడం మొదలుపెట్టారని సురేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. భార్యాపిల్లలు చనిపోయిన వెంటనే ఇంట్లో ఉన్న కేజీన్నర బంగారం, రూ. 1.40 కోట్ల నగదును తన అత్త పుష్పలత గుట్టుచప్పుడు కాకుండా తీసుకెళ్లిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు తనను కూడా టార్గెట్ చేశారని, తనకు ప్రాణహాని ఉందని ఆయన వాపోయారు. తాను కూడా చనిపోతే ఆస్తి మొత్తం వారికే దక్కుతుందనే దురుద్దేశంతో తనను అంతం చేయాలని చూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవేళ తనకు ఏమైనా జరిగితే ఆస్తి మొత్తం తన తల్లిదండ్రులకు లేదా ఏదైనా ట్రస్టుకు చెందేలా వీలునామా రాస్తానని, తన కుటుంబాన్ని నాశనం చేసిన వారికి ఒక్క పైసా కూడా దక్కనివ్వనని సురేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

# బంగారం ధరలు



| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹13,85,000 | ₹15,08,100 |
| ముంబయి | ₹13,81,000 | ₹15,06,600 |
| న్యూఢిల్లీ | ₹13,82,500 | ₹15,08,100 |

## కోటీశ్వరులు కావాలా? అయితే వారెన్ బఫెట్ చెప్పిన ఈ 5 'మనీ ట్రాప్స్'లో అస్సలు పడకండి!



ప్రతి ఒక్కరికీ ధనవంతులు కావాలని, కోట్లు సంపాదించాలని ఉంటుంది. కానీ అందరికి సాధ్యం కాదు. మరి ధనవంతులు కావాలంటే ఊరికే కాలేరు. అందుకు కొన్ని ట్రిక్స్ పాటించాల్సి ఉంటుంది. అప్పుడే మీరు డబ్బు సంపాదించేందుకు అవకాశం ఉంటుంది. అలాగే..

ప్రతి ఒక్కరికీ ధనవంతులు కావాలని, కోట్లు సంపాదించాలని ఉంటుంది. కానీ సంపాదన పెరగగానే చాలా మంది తెలియకుండానే కొన్ని ఆర్థిక తప్పులు చేస్తుంటారు. ప్రపంచ ప్రఖ్యాత ఇన్వెస్టర్ వారెన్ బఫెట్ ప్రకారం.. మీరు ఎంత సంపాదిస్తున్నారనే దానికంటే, ఆ డబ్బును ఎలా కాపాడుకుంటున్నారనేదే ముఖ్యం. ధనవంతులు కాకుండా మిమ్మల్ని అడ్డుకునే ఆ 5 ప్రమాదకరమైన మనీ ట్రాప్స్ ఏంటో ఇప్పుడు చూద్దాం!

1. అప్పుల ఊబిలో చిక్కుకోవడం:

వారెన్ బఫెట్ చెప్పినట్లుగా అప్పు అనేది ఒక స్నోబాల్ లాంటిది. అది చిన్నదిగా మొదలై కొండలా పేరుకుపోతుంది. ముఖ్యంగా అధిక వడ్డీ ఉండే క్రెడిట్ కార్డు అప్పులు, అవసరానికి మించిన జువీ×ల జోలికి వెళ్లకండి. ఇండియాలో క్రెడిట్ కార్డులపై ఏడాదికి 40% వరకు వడ్డీ ఉంటుంది. ఈ అప్పులు మీ సంపాదనను హరించివేస్తాయి. వ్యవసాయ భూమి అమ్మకంపై కూడా ఆదాయపు పన్ను వర్తిస్తుందా? రూల్స్ ఇవే!

2. అనవసరపు విలాసాలు:

"మీకు అవసరం లేని వస్తువులను కొంటే, త్వరలోనే మీకు అవసరమైన వస్తువులను అమ్ముకోవాల్సి వస్తుంది" అన్నది బఫెట్ ఫేమస్ కోట్. ఆదాయం పెరగగానే ఖరీదైన కార్లు, బ్రాండెడ్ బట్టలు, లగ్జరీ వెకేషన్ల కోసం ఖర్చు చేయడం ఒక పెద్ద ట్రాప్. కేవలం ఇతరులకు చూపించుకోవడం కోసం చేసే ఖర్చులు మిమ్మల్ని పేదవారిగా మారుస్తాయి.

3. తెలియని చోట పెట్టుబడి పెట్టడం:

"మీకు అవగాహన లేని వ్యాపారంలో ఎప్పుడూ పెట్టుబడి పెట్టకండి." సోషల్ మీడియాలో వచ్చే చిట్కాలు లేదా ఎవరో చెప్పారని తెలియని స్టాక్స్‌లో డబ్బు పెట్టడం వల్ల భారీగా నష్టపోయే అవకాశం ఉంది. ఏదైనా రంగంలో పెట్టుబడి పెట్టే ముందు దాని గురించి పూర్తి అవగాహన పెంచుకోవడం ముఖ్యం.

4. ఎమర్జెన్సీ ఫండ్ లేకపోవడం:

జీవితంలో ఎప్పుడు ఏమౌతుందో ఎవరూ చెప్పలేరు. అకస్మాత్తుగా ఉద్యోగం పోవడం లేదా అనారోగ్యం వంటి పరిస్థితులు ఎదురైనప్పుడు చేతిలో డబ్బు లేకపోతే, మళ్ళీ అప్పులు చేయాల్సి వస్తుంది. అందుకే మీ నెలవారీ ఖర్చులకు కనీసం 6 రెట్లు ఎక్కువ మొత్తాన్ని 'ఎమర్జెన్సీ ఫండ్'గా పక్కన పెట్టాలని బఫెట్ సూచిస్తారు.

5. షార్ట్‌కట్ మార్గాల కోసం వెతకడం:

ధనవంతులు కావడానికి రాత్రికి రాత్రే అద్భుతాలు జరగవు. స్టాక్ మార్కెట్ లేదా రియల్ ఎస్టేట్ ఏదైనా సరే.. ఓపిక చాలా ముఖ్యం. షార్ట్‌కట్ మార్గాల్లో డబ్బు సంపాదించాలనుకునే వారు తమ అసలు పెట్టుబడిని కూడా కోల్పోతుంటారు. దీర్ఘకాలిక పెట్టుబడులే మిమ్మల్ని నిజమైన ధనవంతుడిని చేస్తాయి.

# వ్యాపారం

## మహోగని సాగుతో కాసుల వర్షం.. పొలం గట్లపై ఈ మొక్కలు నాటితే మీరే కోటీశ్వరులు!



భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువులు లేదా పెళ్లిళ్ల కోసం దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే రైతులకు మహోగని సాగు ఒక గొప్ప అవకాశం. నేడే మీ పొలం గట్లపై కొన్ని మొక్కలు నాటితే పదేళ్ల తర్వాత అవి మీకు బలమైన ఆర్థిక పునాదిని అందిస్తాయి.. దీ వ్యవసాయంలో ఖర్చులు పెరిగి, లాభాలు తగ్గుతున్న తరుణంలో రైతులు ఇప్పుడు సాంప్రదాయ పంటలకు భిన్నంగా కొత్త మార్గాల వైపు చూస్తున్నారు. తక్కువ పెట్టుబడితో, ఎక్కువ కాలం పాటు భరోసానిచ్చే 'మహోగని' (మీఖుష్త్రశీస్త్రుఖఅఎ) సాగు ఇప్పుడు రైతులకు ఒక అద్భుతమైన వరంగా మారింది. దీన్ని వ్యవసాయం అనడం కంటే 'రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్' అని పిలవడం సబబు. ఎందుకంటే ఒక్కసారి నాటితే, పదేళ్ల తర్వాత ఇది కోట్లాది రూపాయల సంపదను సృష్టిస్తుంది.

మహోగని చెక్క ఎందుకు ఇంత ప్రత్యేకం?

మహోగని కలపకు అంతర్జాతీయ మార్కెట్‌లో విపరీతమైన డిమాండ్ ఉంది. దీని ప్రత్యేకత ఏమిటంటే.. ఈ చెక్క నీటిలో నానినా పాడవదు. చెదలు పట్టవు.

మార్కెట్‌లో దీని ధర సాగున్ (టేకు) కంటే కూడా ఎక్కువగా ఉంటుంది.

సాగుకు కావాల్సిన వాతావరణం:మహోగని చెట్లను మంచు కురిసే ప్రాంతాలు మినహా ఏ వాతావరణంలోనైనా పెంచవచ్చు. దీనికి ప్రత్యేకమైన నేల అవసరం లేదు. కానీ దుమ్ము నేలలు (హాశీఖఎఎ హాశీఅశ్రీం) అయితే పెరుగుదల చాలా వేగంగా ఉంటుంది. ఈ చెట్టు సుమారు 50 అడుగుల నుండి 150 అడుగుల ఎత్తు వరకు పెరుగుతుంది.

తక్కువ శ్రమ.. ఎక్కువ లాభం:


తక్కువ సంరక్షణ: ఈ చెట్లకు ఎక్కువ నీరు, ఎరువులు లేదా నిరంతర పర్యవేక్షణ అవసరం లేదు.

మిశ్రమ పంటగా: రైతులు తమ పొలం గట్లపై ఈ చెట్లను నాటుకోవచ్చు. తద్వారా మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఇతర పంటలు సాగు చేస్తూ అదనపు ఆదాయం పొందవచ్చు.

10 ఏళ్లలో ఆదాయం: మహోగని చెట్టు 10 నుండి 12 ఏళ్లలో పూర్తిగా కోతకు సిద్ధమవుతుంది. ఒక్కో చెట్టు నుండి లక్షల్లో ఆదాయం వస్తుంది.మహోగనిలో కేవలం కలప మాత్రమే కాదు. దీని ఆకులు, బెరడు, గింజలకు కూడా మంచి డిమాండ్ ఉంది. వీటిని వివిధ రకాల ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. అంటే ఒకే మొక్కతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చు.భవిష్యత్తు అవసరాల కోసం, పిల్లల చదువులు లేదా పెళ్లిళ్ల కోసం దీర్ఘకాలిక పెట్టుబడి పెట్టాలనుకునే రైతులకు మహోగని సాగు ఒక గొప్ప అవకాశం. నేడే మీ పొలం గట్లపై కొన్ని మొక్కలు నాటితే పదేళ్ల తర్వాత అవి మీకు బలమైన ఆర్థిక పునాదిని అందిస్తాయి.

# క్రీడలు

## దేవిడ్, హార్దిక్‌కు జరిమానా ఐపీఎల్‌లో ప్లేయర్లపై జరిమానాల పర్వం





దేవిడ్, హార్దిక్‌కు జరిమానా ఐపీఎల్‌లో ప్లేయర్లపై జరిమానాల పర్వం కొనసాగుతూనే ఉన్నది. సుదీర్ఘంగా సాగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), ముంబై ఇండియన్స్ పోరులో టిమ్ డేవిడ్‌తో పాటు హార్దిక్ పాండ్యాపై జరిమానా పడింది. ముంబై: ఐపీఎల్‌లో ప్లేయర్లపై జరిమానాల పర్వం కొనసాగుతూనే ఉన్నది. సుదీర్ఘంగా సాగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ), ముంబై ఇండియన్స్ పోరులో టిమ్ డేవిడ్‌తో పాటు హార్దిక్ పాండ్యాపై జరిమానా పడింది. ముంబైతో మ్యాచ్ సందర్భంగా ఫీల్డ్ అంపైర్లతో అనుచితంగా వ్యవహరించిన కారణంగా టిమ్ డేవిడ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానాతో పాటు ఒక డీ మెరిట్ పాయింట్ విధించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియామళిని అనుసరించి లెవల్-1 తప్పిదం కింద డేవిడ్‌పై చర్యలు తీసుకున్నట్లు ఐపీల్ ఒక ప్రకటనలో పేర్కొంది.

మ్యాచ్ సందర్భంగా ఫీల్డ్ అంపైర్లతో బంతి మార్పు విషయంపై డేవిడ్ అమర్యాదగా వ్యవహరించడాన్ని నిర్వాహకులు సిరీయస్‌గా తీసుకున్నారు. మరోవైపు స్లో ఓవర్ రేట్ కారణంగా పాండ్యా మ్యాచ్ ఫీజులో రూ.12 లక్షల జరిమానా వేశారు. నిర్ణీత సమయంలో వేయాల్సిన ఓవర్ల కంటే తక్కువ వేసిన కారణంగా ఫైన్ వేసినట్లు ఐపీఎల్ పేర్కొంది. ఇదిలా ఉంటే ఆర్‌సీబీ ఇన్నింగ్స్ పూర్తి కావడానికి రెండు గంటల రెండు నిమిషాలు పడితే ముంబైకి రెండు గంటల నాలుగు నిమిషాల సమయం పట్టింది.

## సన్‌రైజర్స్ కొత్త బౌలర్ల వికెట్ల జాతర... రాజస్థాన్ పై అద్భుత విజయం



హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ అదరగొట్టింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి, రాజస్థాన్ రాయల్స్‌పై 57 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్‌లో కెప్టెన్ ఇషాన్ కిషన్ మెరుపులు, ఆ తర్వాత బౌలింగ్‌లో కొత్త ముఖాలు ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ మాయాజాలంతో సన్‌రైజర్స్ అద్భుత ప్రదర్శన చేసింది.సన్‌రైజర్స్ నిర్దేశించిన 217 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్ రాయల్స్ ఇన్నింగ్స్ పేకమేడలా కూలింది. ఇన్నింగ్స్ తొలి ఓవర్ వేసిన ప్రఫుల్ హింగే... రెండో బంతికి వైభవ్ సూర్యవంశీ (0), నాలుగో బంతికి ధ్రువ్ జురెల్ (0), ఆరో బంతికి ప్రిటోరియస్‌ను (0) పెవిలియన్‌కు పంపాడు. ఒకే ఓవర్లో మూడు వికెట్లు తీసి రాజస్థాన్‌ను కోలుకోలేని దెబ్బ తీశాడు. ఆ వెంటనే రెండో ఓవర్లో యశస్వి జైస్వాల్ (1)ను సాకిబ్ హుస్సేన్ ఔట్ చేయగా, తన తర్వాతి ఓవర్లో కెప్టెన్ రియాన్ పరాగ్ (4)ను కూడా హింగే పెవిలియన్ చేర్చాడు. దీంతో రాజస్థాన్ కేవలం 9 పరుగులకే 5 కీలక వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది.ఈ దశలో డోనోవాన్ ఫెరీరా (44 బంతుల్లో 69; 7 ఫోర్లు, 3 సిక్సర్లు), రవీంద్ర జడేజా (32 బంతుల్లో 45; 5 ఫోర్లు) అద్భుతంగా పోరాడారు. ఆరో వికెట్‌కు 118 పరుగుల కీలక భాగస్వామ్యం నెలకొల్పి జట్టును ఆదుకున్నారు. వీరిద్దరి పోరాటంతో రాజస్థాన్ గెలుపుపై కొద్దిసేపు ఆశలు రేకెత్తాయి.

అయితే, ఈ జోడీని సాకిబ్ హుస్సేన్ విడదీయడంతో రాజస్థాన్ పతనం మళ్లీ మొదలైంది. చివర్లో తుషార్ దేశ్‌పాండే (11 బంతుల్లో 25; 3 సిక్సర్లు) మెరుపులు మెరిపించినా, అప్పటికే ఆలస్యమైంది. ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్ చెరో 4 వికెట్లతో రాజస్థాన్ పతనాన్ని శాసించారు. ఎషాన్ మలింగ 2 వికెట్లు పడగొట్టాడు. చివరకు రాజస్థాన్ 19 ఓవర్లలో 159 పరుగులకు ఆలౌట్ అయింది.

అంతకుముందు, టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ ఫీల్డింగ్ ఎంచుకోవడంతో సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటింగ్ ప్రారంభించింది. తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ (0) డకౌట్‌గా వెనుదిరిగినా, కెప్టెన్ ఇషాన్ కిషన్ (44 బంతుల్లో 91; 8 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగాడు. రాజస్థాన్ బౌలర్లను లక్ష్యంగా చేసుకుని బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తించాడు. శతకానికి చేరువలో అతను ఔటయ్యాడు.

ఆ తర్వాత హెన్రిచ్ క్లాసెన్ (26 బంతుల్లో 40; 1 ఫోర్, 3 సిక్సర్లు), నితీశ్ కుమార్ రెడ్డి (13 బంతుల్లో 28; 4 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడారు. ముఖ్యంగా నితీశ్ తన చిన్న ఇన్నింగ్స్‌లో 4 సిక్సర్లు బాది స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. చివర్లో సలీల్ అరోరా (13 బంతుల్లో 24) కూడా రాణించడంతో సన్‌రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 216 పరుగుల భారీ స్కోరు సాధించింది. రాజస్థాన్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్ 2 వికెట్లు తీశాడు.

ఇక సన్ రైజర్స్ హైదరాబాద్ తన తదుపరి మ్యాచ్ ను ఈ నెల 18న చెన్నై సూపర్ కింగ్స్ తో సొంతగడ్డపై ఆడనుంది.

PRINTED,PUBLISHED, OWNED BY TEHELKA MEDIA NETWORK , DIGITAL NEWS .Regd no : 2019/ 28814 ,EDITOR: K.CHANDRA SHEKHAR,
EXCUTIVE EDITOR : K. SRINIVAS RAO,G6,Madhuranagar,yousufguda,HYDERABAD-500045.e-mail:Tehelkamedianetworks@gmail.com